ప్రజాశక్తి

సోమవారం 26 ఫిబ్రవరి 2024

8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

'ఉపాధి'కి గ్రహణం!

- 2024-25 ప్రణాళికలో లక్షకుపైగా పని దినాల కోత
- కృష్ణాజిల్లాలో 45,515 పనుల గుర్తింపు
- లక్ష్యం 66 లక్షల పనిదినాలు
- 2023-24లో పని దినాల సంఖ్య 67.28 లక్షలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

వ్యవసాయంలో వస్తున్న మార్పులు, యాంత్రీకరణ, ఆక్వా సాగు తదితరాలతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పేద వ్యవసాయ కార్మికులకు రోజురోజుకు ఉపాధి తగ్గిపోతోంది. ఏడాదిలో 50 రోజులు పని దొరకడం కష్టంగా మారింది. జిల్లా పారిశ్రామికరంగానూ వెనుకబడి ఉండటంతో పారిశ్రామిక ఉపాధి కొరవడింది. ఈ క్రమంలో జిల్లాలో ఉపాధి హామీ పనులకు డిమాండ్ పెరుగుతోంది. మరోపక్క నూతన జాబ్‌కార్డులకు దరఖాస్తులు అధికంగానే వస్తున్నా... గత ఏడాదితో పోల్చితే 2024-25 ఆర్థిక సంవత్సర జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రణాళికలో ఉపాధి పనుల్లో కోత పెట్టడం ఆందోళన కలిగిస్తోంది.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) పనులకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ నూతనంగా (మిగతా 6లో)

బందరులో పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు, విజయవాడలో కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

గ్రూప్-2 పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్, కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఎన్‌టిఆర్ జిల్లాలో 54 కేంద్రాల్లో 24,373 మంది అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయగా 20,304 (83.31 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు విజయవాడలోని వివిధ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పిబి సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్, బిషప్ అజరయ్య జూనియర్ కాలేజీ, నలంద డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలిచ్చారు. కృష్ణాజిల్లాలో మొత్తం 51 పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు పరీక్ష రాశారు. జిల్లా వ్యాప్తంగా 17,241 మంది అభ్యర్థులకు 13,341 (77.38 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. బందరు మంగినపూడి రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర హిందూ ఇంజనీరింగ్ కళాశాల కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తనిఖీ చేశారు. పరీక్ష సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఇన్విజిరేటర్లకు (మిగతా 6లో)

అరెస్టులను వ్యతిరేకిస్తూ రేపు నిరసనలు

ఎపి జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎపి జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

ఈ నెల 27న తలపెట్టిన మహా ఆందోళన కార్యక్రమానికి హాజరుకాకుండా ఉండేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉద్యోగ సంఘ నేతలను పోలీసులు అక్రమ కేసులు పెడతామని బెదిరించడాన్ని, కొంతమంది ఉద్యోగులను అదుపులోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో సంఘ కార్యాలయాల వద్ద మంగళవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం విజయవాడలోని ఎన్‌జిఓ హోమ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర జెఎసి కార్యదర్శి కె.వి.శివారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. గత రెండు వారాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దశలవారీగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వ పెద్దలను కలవరపాటుకు గురిచేశాయన్నారు. దిగొచ్చిన ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నాయకులను మంత్రుల బృందం ఆహ్వానించి జరిపిన చర్చల్లో తమకు రావాల్సిన ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలు నెరవేర్చేందుకు రాతపూర్వక హామీనిచ్చినట్లు చెప్పారు. దీంతో ఈ నెల 27న రాష్ట్ర జెఎసి తలపెట్టిన 'బిఆర్‌టిఎస్ మహా ఆందోళన' కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. ఉద్యోగులు మధ్యంతర భృతి కోసం ప్రభుత్వం ముందు పెట్టిన డిమాండ్ మేరకు ప్రభుత్వం స్పందిస్తూ ఉద్యోగులకు సత్వరమే 12వ పిఆర్‌సి ప్రయోజనాలు కల్పించేలా పిఆర్‌సి కమిషన్ వేగంగా పని చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మధ్యంతర భృతి ఇచ్చేందుకు నిరాకరించిందన్నారు. ఉద్యోగుల వైద్య ఖర్చుల నిమిత్తం ఆసుపత్రులకు చెల్లించాల్సిన మొత్తంలో రూ.70 కోట్లు, సిపిఎస్ ఉద్యోగులకు టిఎ, డిఎల నిమిత్తం చెల్లించాల్సిన మొత్తంలో రూ.100 కోట్లు వీలైనంత సత్వరంగా నిధులు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రుల బృందం స్పష్టం చేసినట్లు (మిగతా 6లో)

అక్రమ మైనింగ్ నివారణకు చర్యలు

- 213 మందిపై 500 కేసులు నమోదు
- మైనింగ్ శాఖ డీడీ సుబ్రహ్మణ్యేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ

ఇసుక, గ్రావెల్, కంకర అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు భూగర్భ గనుల శాఖ విజయవాడ ఉపసంచాలకులు (డిడి) కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు పేర్కొన్నారు. నిబంధనలనుసరించి మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన రాబడిని రాబట్టేందుకు పలు రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎప్పటికప్పుడు నిఘా పెంచి, అక్రమ మైనింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో మైనింగ్, దాని రక్షణకు తీసుకుంటున్న చర్యలు, రాబడి, కేసుల నమోదు తదితర అంశాలపై ఆయన 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న: ఎన్‌టిఆర్ జిల్లాలో మైనింగ్ పరిస్థితిని వివరించగలరు?

జిల్లాలో సహజ వనరులైన కృష్ణానది పరివాహక ప్రాంత పరిధిలోని ఇసుక రీచ్‌లు, గ్రావెల్, కంకరు క్వారీలు మైనింగ్‌కు చాలా అవకాశాలున్నాయి. వీటి అక్రమ తవ్వకాలు, రవాణా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ప్రశ్న: ప్రస్తుత ఇసుక విధానంలోని సౌలభ్యాలు వివరించగలరు?

నియోజకవర్గాల వారీగా ఇసుక ధరలను నిర్ణయించడం జరిగింది. ఈ వివరాలను సంబంధిత గ్రామ సచివాలయంలో పొందవచ్చు. ఇసుక, కంకరు, గ్రావెల్‌ను ధరలకు అధికంగా ఎవరైనా అమ్మినట్లయితే వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం ప్రకటించిన ధరలకంటే అధికంగా అమ్మినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్14500 ఫిర్యాదు చేయవచ్చు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక రీచ్‌ల పక్కన నివశించే రెవెన్యూ గ్రామ ప్రజల కోసం వారి సొంత అవసరాలకు (మిగతా 6లో)

ఐక్యత చాటుతున్న సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల నాయకులు

దేశ ఐక్యత కోసం, ప్రజలకు అండగా నిలిచే

సిపిఎం, వామపక్షాలను బలపరచండి

'సిపిఎం జనశంఖారావం'కు పలు పార్టీల మద్దతు

నీతివంతమైన రాజకీయాలతో దేశ ఐక్యత కోసం, ప్రజలకు అండగా నిలిచే సిపిఎం, వామపక్ష నేతలను బలపరచాలని పలు పార్టీల నాయకులు కోరారు. సిపిఎం ఆధ్వర్యాన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చేపట్టిన 'జన శంఖారావం' ఆదివారం నాల్గో రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. వార్త 4లో

శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో శ్రీ శుక శ్యామలాంబ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ (శివాలయం) అభివృద్ధి పనులకు, సిజిఎఫ్ నిధులు రూ.1.30 కోట్ల నిధులతో నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ ఆదివారం శంకుస్థాపన చేశారు. శివాలయంలో 4 ఉప ఆలయాల నిర్మాణం – పవళింపు సేవ, అద్దాల మండపం నిర్మాణం – స్వామివారి ప్రసాదాల తయారీకి వంట షెడ్డు నిర్మాణం – స్ట్రాంగ్ రూమ్ నిర్మాణం – నందీశ్వరుని విగ్రహానికి పై భాగంగా మండపం నిర్మాణం – ఆలయంలో ఫ్లోరింగ్ పనులు – ఆలయానికి రంగులు – విద్యుత్ వైరింగ్ పనులు – జనరేటర్ సౌకర్యం ఏర్పాటు – సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు – ఆలయ ఈవో, చైర్మన్ కార్యాలయ భవన నిర్మాణం పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో నందిగామలో ఎన్నో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయించామని, గత పాలకుల పాలనలో శివాలయం అభివృద్ధికి నోచుకోలేదని ఎంఎల్ఎ విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్యవైశ్య ప్రముఖులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ, ఎంఎల్సి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రాం ప్రదీప్

విద్యార్థులకు ఆంగ్లంపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : ప్రపంచంలో మాట్లాడేభాషల్లో ఆంగ్లందే అగ్రస్థానమని, అరు నెలలు గట్టిగా శ్రమిస్తే ఆంగ్లంపై పట్టు సంపాదించవచ్చని ఆంగ్ల భాషా ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ ఎం.రాం ప్రదీప్ తెలిపారు. తిరువూరు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన ఆంగ్లంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఇతర భాష నేర్చుకునేక్రమంలో తప్పులు దొర్లడం సహజమని, భయంలేకుండా మాట్లాడితేనే ఆంగ్ల భాషపై పట్టు వస్తుందని తెలిపారు. అనంతరం పదో తరగతిలో ఇంగ్లీష్ పరీక్ష రాసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు జయశ్రీ, పద్మావతి, శారద భాను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సామినేని ఉదయభాను

గ్రామాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని అన్నవరం గ్రామంలో రూ.14 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తూ గ్రామాల్లో నూతన సచివాలయాలను ఆర్బీకేలను, వెల్నెస్ సెంటర్, రోడ్లు, డ్రైన్లు, తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పరిపాలన చేరువైందని అన్నారు. 13 కోట్ల రూపాయలు అన్నవరం గ్రామ ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా అందించడం జరిగిందన్నారు. అనంతరం అన్నవరం గ్రామ ఎంపియుపి స్కూల్ ఉపాధ్యాయుడు గోవిందన్ ఏర్పాటుచేసిన గణిత ప్రయోజనశాల బస్ స్టాండ్‌ను విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహతి సాహితీ కవిసంగమం ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ

పెనుగంచిప్రోలు : ఎన్టీఆర్ జిల్లా మహతి సాహితీ కవిసంగమం ఉపాధ్యక్షులుగా పెనుగంచి ప్రోలుకు చెందిన ఉపాధ్యాయ రచయిత ముక్కా సత్యనారాయణ ఎంపికయ్యారు. కరీంనగర్‌కు చెందిన సాహిత్య సంస్థ మహతి సాహితీ కవిసంగమం ఇప్పటికే ఎనిమిది సంకలనాలను, ప్రత్యేక ప్రచురణలను వెలువరించింది. ఆదివారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ఒక కార్యక్రమంలో పలువురు కవిశ్రేష్ఠులను మహతి సాహితీ కవి చక్రవర్తి బిరుదుతో సత్కరించారు. డాక్టర్ అడిగొప్పుల సదయ్య స్థాపించిన మహతి సాహితీ కవిసంగమం ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ ఎంపిక పట్ల విటిఆర్ మోహనరావు, పొర్ల వేణుగోపాలరావు, చంద్రమౌళి, గురుమూర్తి, తదితరులు అభినందించారు.

ఎన్టీఆర్ జిల్లా కోశాధికారిగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : యన్.టి.ఆర్.జిల్లా దస్తావేజుల వృత్తి పరిరక్షణ సమితి సంఘం నూతన కమిటీని రాష్ట్ర దస్తావేజుల అధ్యక్షులు తుమ్మల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల హరికృష్ణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పైలా సతీష్‌ను ఒకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడితో పాటు, కార్యవర్గాన్ని కూడా ఎన్నిక చేశారు. కార్యవర్గంలో భాగంగా ఇబ్రహీంపట్నంకు చెందిన కొమ్మూరు వెంకటేశ్వరరావును కోశాధికారిగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2.0 ద్వారా దస్తావేజు లేఖరులు తీవ్ర ఒత్తిడితో బాధ పడుతున్నారని, నూతన సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నిక కాబడిన కోశాధికారి కొమ్మురు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నన్ను ఎన్నిక చేసిన సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవికి పూర్తి న్యాయం చేస్తానని ఆయన తెలిపారు.

కోశాధికారిని అభినందిస్తున్న దృశ్యం

ఓట్ ఫర్ ఓపిఎస్ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎస్, జిపిఎస్ వద్దని పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను రాజకీయ పార్టీలు మ్యానిఫెస్టోలో పెట్టి అధికారంలోకి రాగానే ఓపిఎస్‌ను అమలుచేయాలని యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తిరువూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఓటు ఫర్ ఓపిఎస్ గోడపత్రికను మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎంఇఒ శ్యామ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇ.వి.భరతకుమారి, ఎస్.ఉషారాణి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.వినయ్‌కుమార్, పి.నాగేశ్వరరావు, ఎన్.వెంకటేశ్వర్లు, ఎం.యేసుపాదం, కె.మోహనరావు, ఎం.ఇమ్మాన్యుయేల్, ఎం.కొండయ్య, డి.వి.బి.నాగరాజు, బి.కిరణ్ కుమార్, పి.శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో టిడిపి, జనసేన సంబరాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ శ్రీరాం రాజగోపాల్‌ని అభ్యర్థిగా తొలి జాబితాలో ప్రకటించడం పట్ల టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు ఆదివారం సంబరాలు నిర్వహించారు. రోడ్డుపై బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి, హర్షం వ్యక్తం చేశారు.

వైసిపి, టిడిపి మధ్య ఘర్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో టిడ్కో గృహాల పనులను పరిశీలించేందుకు వచ్చిన వైసిపి నాయకులకు, అదే సమయంలో టిడిపి దళిత ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న టిడిపి నాయకులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అప్రమత్తమైన పోలీసులు చొరవతో గొడవ సద్దుమణిగింది.

గొడవ సర్దుబాటు చేస్తున్న పోలీసులు

తిరునాళ్ల మహోత్సవాలు

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ళ మహోత్సవంలో భాగంగా ఆదివారం శ్రీ అంకమ్మ అమ్మవారి క్రతువుల్లో భాగంగా కుమ్మరులు, రజకులు, బేతాళ డు, కొమ్ములు వారు ఆలయంలో ఉదయ పొంగళ్ళ (అంకేసేవ) చేసి అమ్మవారికి నివేదిస్తారు. జల బిందెల మహోత్సవంలో జల బిందెలు మోసిన వారు ప్రదక్షిణలు చేశారు. పెద్ద సంఖ్యలో యాత్రికులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు ధర్మకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో మొబైల్ అన్నా క్యాంటీన్

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక మండలంలో ఆదివారం కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో మొబైల్ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మైలవరంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి - మైలవరం : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపుమేరకు ఆదివారం మైలవరంలోని చిన్న హరిజనవాడలో సూపర్ సిక్స్ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టోతో పాటు జనసేన ప్రవేశపెట్టిన పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రఘుని సన్మానిస్తున్న దృశ్యం

ధ్యాన శిక్షణ కార్యక్రమాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బుద్ధవిహార్‌లోని గౌతమబుద్ధ ధ్యాన కేంద్రంలో ఆదివారం ధ్యాన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడకు చెందిన కూరపాటి రఘు విచ్చేసి సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా రఘుని పసుపులేటి సత్య శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, మీసాల బాలాజీరావు, తొమ్మండురు నాగేశ్వరరావు, పరాంకుశం పద్మా, కమిటీ సభ్యులు సన్మానించారు.

శివరాత్రి ఉత్సవాలకు సమావేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యేశ్వరపురం గ్రామంలో గల శ్రీ భవానీ ముక్త్యేశ్వర స్వామి వారి దేవస్థానం మహాశివరాత్రి 2024 ఉత్సవాల ఏర్పాట్లు గురించి ఆలయ కార్యనిర్వహణాధికారి సి.జయ ప్రకాష్ తెలిపారు.

ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ సంస్థలు, గ్రామ పెద్దలతో ఉత్సవాలు వైభావోపేతంగా నిర్వహించేందుకు ఈ నెల 27 మధ్యాహ్నం 3 గంటలకు దేవాలయ ప్రాంగణంలో సమన్వయ సమావేశం ఉంటుం దన్నారు. ఈ సమావేశం రెవిన్యూ డివిజనల్ అధికారి నందిగామ అధ్యక్షతన నిర్వహించ నున్నట్లు ఆలయ కార్యనిర్వ హణాధికారి సి.జయప్రకాష్ బాబు, వంశ పారంపర్య ధర్మ కర్త వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అనుమంచిపల్లి గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ పాతకోటి రాధాభాను, జగ్గయ్యపేట మండలం వైఎస్ఆర్సిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు పాతకోటి కళ్యాణ్ బాబు (ఉదయభానులు) అధికార వైసిపిని వీడి గ్రామ టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ యానాల గోపీచంద్ ఆధ్వర్యంలో శ్రీరాం రాజగోపాల్ సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: యువత భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నమ్మిన ప్రజలు పార్టీవైపు ఆకర్షితులవడం అభినందనీయమని టీడీపీ-జనసేన అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం ఆరుగొలనులో వైసీపీకి చెందిన వారు టీడీపీలోకి చేరడంతో గ్రామ కమిటీ అధ్యక్షుడు బేతా శేషుకుమార్, పీఎసీఎస్ మాజీ అధ్యక్షుడు తుమ్మల బ్రహ్మాజీ ఆధ్వర్యంలో కుమువా కప్పి సాదరంగా ఆహ్వానించారు అడుగొలనుకు చెందిన వైసీపీ కార్యకర్తలు కిషోర్ పంపుగడ్డ మన్ ఇంటి రాజేష్, ఉప్పులేటి ప్రసాద్ తదితరులు టీడీపీలో చేరారు. ఇటీవల రోడ్డు ప్రమాదంతో గాయాలపాలైటివి ఉన్న మాజీ సర్పంచ్ కష్టారావును పరామర్శించి ఆరోగ్యం గురించి ఆరాతీసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు,టీడీపీ సీనియర్ సాయకుడు మూల్పూరి వెంకటరత్నం, ఆళ్ళ గోపాలకష్టారావు, ములపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కళాజాత నిర్వహిస్తున్న దృశ్యం

ఎయిడ్స్ నివారణపై కళాజాతా

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని పొట్టిపాడు గ్రామంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఎయిడ్స్ నివారణ, నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదివారం కళాజాతా నిర్వహించారు. ఈ జాతాలో ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా రాదు, రక్తదానం చేయవలసిన అవసరం దానివల్ల కలిగే లాభాలు అలాగే టీబీ, క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీధి నాటిక ద్వారా,పాటల ద్వారా శేఖర్ బాబు,వీరయ్య, రవితేజ, చిరంజీవి, ప్రసాద్, కుమార్ కళాకారుల బృందం ప్రజలకు వివరించింది.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేసినట్లు దేవస్థానం పాలకమండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్టమూర్తి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

మళ్లీ వైసిపిదే అధికారం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఆదివారం చల్లపల్లి ఎస్టీ కాలనీలో రూ.20.80 లక్షలతో నూతనంగా నిర్మించిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్, మండల పరిధిలోని నడకుదురులో రూ.43.60 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాలను రమేష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. నడకుదురులో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు, గ్రామీణ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారన్నారు. నడకుదురు గ్రామంలో దాదాపు రూ. కోటితో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నియోజకవర్గ యువనాయకులు సింహాద్రి వికాస్ బాబు, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యన్నారాయణ (నాని), మండల మహిళా కన్వీనర్ బొందలపాటి లక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల జగదీష్, సర్పంచులు గొరిపర్తి సురేష్ బాబు, వల్లూరు ఉమా, తోట శ్రీనివాసరావు, పైడిపాముల కష్ణకుమారి పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ రమేష్‌బాబు

గుడివాడలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక 29వ వార్డు బేతవోలులో టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటీ, ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత బేతవోలు చెరువు వద్ద ఉన్న వి.ఎం రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, జనసేన నాయకులు పేర్ని జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : దేవినేని ఆర్మీ లయన్, ఇంజనీర్, రావి. సురేష్ బాబు ఆధ్వర్యంలో దేవినేని గౌతమ్, కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామంలో కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న పెద్ది వెంకటరామారావును పరామర్శించి రెండు వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత రావి సురేష్ బాబు మాట్లాడుతూ 25సంవత్సరాల ప్రజాసేవ తనకి ఎంతో సంతప్తి నిచ్చిందన్నారు. ఇప్పటివరకు 122 ఉచిత మెడికల్ క్యాంపులు, పది వేలు మందికి పైగా పలు సేవా కార్యక్రమంలు, రెండు వేలు పైగా పుస్తకాలు పంపిణీ, మూడు వేలు పైగా మొక్కలు నాటడం చేశామన్నారు. అన్నే మురళి, గోరంట్ల నరేంద్ర, పోతు రాజు నాగశ్రీనివాసరావు, చలసాని రాధాకష్ణ పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

సత్యనారాయణకు నివాళి

కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పోరంకిలో సిఐటియు మాజీ నాయకులు అల్లంశెట్టి సత్యనారాయణ మొదటి సంతాప సభ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా సిఐటియు అధ్యక్షులు అగ్నిపర్తి వెంకటేశ్వరరావు హాజరయ్యి సత్యనారాయణ చిత్రపటానికి చేతుల మీద పూలమాల వేసిన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సత్యనారాయణ కుమారుడు మాట్లాడుతూ తన తండ్రి పార్టీకి సహాయ సహకారాలు అందించారన్నారు. తాను వాటిని కొనసాగిస్తానని, అలాగే పార్టీ సభ్యత్వం కూడా తీసుకుంటానన్నారు. పోరంకి పార్టీ శాఖ కార్యదర్శి పండల్నేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులునారి వెంకటరావు, ఉప్పాడ త్రిమూర్తులు, పుసులూరి పాతాళ లక్ష్మి, దాసరి సింహాచలం, పుసులూరి లక్ష్మీనారాయణ, మాదు నాగేశ్వరావు, విసం రమణమ్మ, సిహెచ్ రాంబాబు, టి లావణ్య, సిహెచ్ లక్ష్మి, సిహెచ్ భవాని తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పెడన మున్సిపల్ కమిషనర్ మృతి

మహేంద్ర (ఫైల్)

ప్రజాశక్తి-పెడన : పెడన పురపాలక సంఘ మున్సిపల్ కమిషనర్ బి. మహేంద్ర ఆదివారం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. గత ఏడాది జూన్ నుంచి ఇప్పటివరకు ఆయన పెడన కమిషనర్‌గా పనిచేశారు. గత ఆరు నెలలుగా పది రోజులు విధులు నిర్వహించి మరో పది రోజులు సెలవులతో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఏలూరులోని ఆయన ఇంటి వద్ద మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ కటకం నాగ కుమారి, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, వైకాపా పట్టణ అధ్యక్షుడు బందారు మల్లికార్జున రావు, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, మట్టా శివ పావని, పిచ్చుక సతీష్ బాబు, జయేష్ తదితరులు ఆయన కుటుంబ సభ్యులుకు సానుభూతి తెలిపారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ జనార్థన్

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :వాహనదారులు రహదారి భద్రత నియమాలను పాటించాలని ఎస్సై జనార్థన్ సూచించారు. మండల కేంద్రమైన బాపులపాడు హనుమాన్ జంక్షన్ ప్రధన కూడలి వద్ద ఆదివారం ఆయన ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనాలు అతి వేగంగా,మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి,సరేనా పత్రాలు లేని వారికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు పలు వాహనాలకు జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలను పాటించకపోవడంతో మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ప్రతి వాహనదారుడు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల పత్రాలను సక్రమంగా ఉంచుకొని వాహనాన్ని నడపాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాద న్నారు. బైక్‌పై వెళ్లేవారు హెల్మెట్ ధరించకపోవడంతో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు మతిచెందారని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ చంటిబాబు

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - గుడివాడ(నందివాడ) : ప్రతి రౌడీషీటర్ సత్ప్రవర్తన కలిగి ఉండాలని లేని వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని నందివాడ ఎస్ఐ ఎన్.చంటిబాబు అన్నారు. ఆదివారం నందివాడ మండల పరిధిలోని రౌడీషీటర్లకు నందివాడ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చంటిబాబు మాట్లాడుతూ రౌడీషీట్ కలిగి ఉన్నవారు సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి వివాదాల జోలికి పోరాదన్నారు. శాంతి భద్రతలకు ఎంటువంటి విఘాతం కల్గించినా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-గన్నవరం : వాళ్లంతా 40 ఏళ్ల తర్వాత కలిశారు.. విద్యార్థి జీవితంలో విడిపోయిన తరువాత ఎక్కడెక్కడో జీవితాలలో వేరే వేరే వత్తులలో స్థిరపడి ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకున్నారు. మండలంలోని కేసరపల్లి గ్రామంలోని జాస్తి చంద్రమౌళి కళ్యాణ మండపంలో ఆదివారం కలసిన మిత్రులందరూ ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని తమ విద్యార్థి జీవితాల్లోని అనుభవాలను సంఘటనలను నెమరు వేసుకున్నారు. 1984-85 సంవత్సరంలో గన్నవరం జడ్పీ బాలుర హైస్కూల్లో పదవ తరగతి చదివిన విద్యార్థులు వారు 40 ఏళ్ల తర్వాత అందరం కలవాలని గడచిన నెల రోజులుగా వీరందరినీ ఒకచోట చేర్చడానికి గన్నవరంలోని ఆనాటి విద్యార్థి మిత్రులు కషి చేయగా వారంతా ఒక్కచోట కలిశారు. ఆనాడు చదువులు చెప్పిన గురువులను వారు నేర్పిన విద్యాబుద్ధులను సంస్కారాన్ని క్రమశిక్షణను నెమరు వేసుకున్నారు. ఆనాడు గురువులు నేర్పిన విద్యతోనే దేశ విదేశాల్లో స్థిరపడి తమ జీవితాలను మలుచుకున్నామని ఆనందంగా జీవించేందుకు నిర్మాణం చేసుకున్నామని ఆ గురువుల సేవలను జ్ఞాపకం చేసుకున్నారు.

ఆహ్వానపత్రిక అందజేస్తున్నస్వామీజీ

ఎంఎల్‌ఎను కలిసిన సుగుణానంద స్వామీజీ

ప్రజాశక్తి - నందిగామ : శ్రీ లలితా దేవి పంచాయత ఆలయ నిర్మాణ శంకుస్థాపనకు నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావును సుగుణానంద స్వామీజీ ఆదివారం ఆహ్వానించారు. నందిగామ వైసిపి కార్యాలయంలో ఎంఎల్‌ఎను శ్రీ అగస్త్య పీఠానికి చెందిన సుగుణానంద స్వామీజీ మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీరులపాడు మండలం నరసింహారావు పాలెం గ్రామంలోని శ్రీ అగస్త్య పీఠంలో ఈ నెల 29 న నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ లలితా దేవి పంచాయత ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కు స్వామీజీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మిశెట్టి భాస్కర్ రావు, జుజ్జూరు ఉపసర్పంచ్ పసుపులేటి సాయిబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీరామ్ తాతాయ్య

వైసిపి హయాంలో దళితులకు అన్యాయం

జగ్గయ్యపేట: పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో జగ్గయ్యపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన దళితుల పిలుపు శ్రీరాం తాతయ్య గెలుపు కార్యక్రమంలో ఎస్సీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, సొంగ సంజయ్ వర్మ, పుచ్చ విజయ్ కుమార్, దేవతోటి నాగరాజు, జ్యోతిబసులతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో దళితులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. నాలుగున్నరేళ్లలో 6 వేలకు పైగా దాడులు, 158 మందిని హత్య చేశారని ఆరోపించారు. 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారని, అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని నిలిపివేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే నాగమ్మ అనే మహిళపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను నేటికీ అరెస్టు చేయలేకపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాలలో ఉన్న ఎస్సీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

సిపిఎం సభ్యురాలు నక్షత్రంకు నివాళి

ప్రజాశక్తి - విసన్నపేట : విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామంలో 25వ తారీకు ఆదివారం తెల్లవారుజామున సిపిఎం సభ్యురాలైన కొడాలి నక్షత్రం (59సం) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు. సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు, టౌన్ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం ఆమె మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం అటవీ పోరాటంలో ఆమె భర్త కొడాలి గాబ్రెల్ ఉద్యమంలో పాల్గొన్నారు. ఆమె భర్త చనిపోయిన తర్వాత సిపిఎం సభ్యురాలిగా ఆమె కొనసాగుతూ ఎన్నో ఉద్యమ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.

దేశ ఐక్యతకు, ప్రజలకు అండగా నిలిచే

సిపిఎం, వామపక్షాలను బలపరచండి

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : నీతివంతమైన రాజకీయాలతో దేశ ఐక్యత కోసం, ప్రజలకు అండగా నిలిచే సిపిఎం, వామపక్ష నేతలను బలపరచాలని పలు పార్టీల నాయకులు కోరారు. సిపిఎం ఆధ్వర్యాన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చేపట్టిన 'జన శంఖారావం' ఆదివారం నాల్గో రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ఆదివారం 4వ రోజు శంఖారావం సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడారు. ఈ సందర్భంగా మూడు పార్టీలు ఈ సభకు, పాదయాత్రకు మద్దతు తెలిపాయి. బాబూరావు మాట్లాడుతూ విజయవాడ నగరంలో గంజాయి బ్లేడ్ బ్యాచ్ ఎక్కువ అవుతున్నా పట్టించుకునే నాథుడే లేడన్నారు. విజయవాడ కార్పొరేషన్ నుండి నిధులివ్వకపోతే అడిగే ధైర్యం టిడిపి, వైసిపి ఎమ్మెల్యేలకు ఉందా అని ప్రశ్నించారు. విజయవాడ నగరం అభివృద్ధి కుంటిబడిపోయిందని విజయవాడ నగరం మోటార్ కార్మికులకు ఉపయోగపడే వ్యవస్థ అని కానీ నేడు ఆటోనగర్ మూతపడే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. వ్యాపార నిర్మాణానికి ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అభివృద్ధి ఏమైనా చేశారంటే చెప్పుకోలేని పరిస్థితి ఉందని వ్యాపార రంగం కుదేలైందని చిన్న పరిశ్రమలు మూతపడ్డాయని కృష్ణానది పక్కన పెట్టుకొని ఇసుక లేకపోవడం దారుణమని అన్నారు. బిల్డింగ్ వర్కర్స్ ఉపాధి కోల్పోయి ఎంతో మంది ఆత్మహత్య చేసుకున్నారని విజయవాడలో ఎంతో మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇఎస్ఐ హాస్పిటల్ పాత బిల్డింగు శిథిల వ్యవస్థలో ఉందని దానిని పట్టించుకునే దిక్కేలేదని వాంబే కాలనీ డిస్నీల్యాండ్‌లో ఇళ్ల స్థలాలివ్వాలని ప్రస్తుతం ఉంటున్న ఇళ్లకు పట్టాలివ్వాలని కబేళాను నగరానికి దూరంగా ఉంచాలని డిమాండ్ చేశారు. విజయవాడ సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ కమ్యూనిస్టులని దానికి మద్దతు ప్రజలందరూ తెలపాలని సెంట్రల్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రజలతరుపున పోరాడే వ్యక్తిని అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యలపై మాట్లాడతారని అన్నారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఫన్నీ రాజ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రత్యేక హోదాను ప్రకటించకుండా రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరావు మాట్లాడుతూ చట్టసభల్లో కమ్యూనిస్టులు వెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉందని నగరంలో

'సిపిఎం జనశంఖారావం'కు పలు పార్టీల మద్దతు

కమ్యూనిస్టులు చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. టిడిపి, వైసిపి నరేంద్ర మోడీ చేసింది ఏమీ లేదని వారి సొంత ఆస్తులు పెంచుకోవడం సరిపోయిందని విజయవాడ నగరం అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులు మాత్రమే అసెంబ్లీకి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గురునాథం మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌ని టిడిపిని వైసీపీని ఇంటికి పంపించాలన్నారు. సింగ్ నగర్ దగ్గర నుండి కండ్రిక వరకు ఎంతోమందికి కమ్యూనిస్టులు ఇంటి పట్టాలు ఇళ్ల స్థలాలు ఇప్పించారని, ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి దోనేపూడి కాశీనాథ్, ప్రజాసంఘాల నాయకులు బి.రమణ సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు సిపిఎం రాష్ట్ర నాయకురాలు కె.శ్రీదేవి సిపిఎం నగర నాయకులు డివి.కృష్ణ చింతల శ్రీను ఎస్.కె పేరు రాంబాబు ఝాన్సీ అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

వాంబే కాలనీలో డిస్నీల్యాండ్లో ఇంటి స్థలాలు ఇవ్వండి : బాబూరావుకు స్థానికుల వినతి

బాబూరావుతో తన గోడు వెల్లబోసుకుంటున్న వృద్ధురాలు

సింగ్ నగర్ లోని వాంబే కాలనీలో డిస్నీల్యాండ్ 57 ఎకరాల ల్యాండ్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక మహిళలు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సభ్యులు సిహెచ్ బాబురావుకు వినతిపత్రం అందజేశారు. బాబూరావు మాట్లాడుతూ వాంబే కాలనీలో డిస్నీల్యాండ్ 57 ఎకరాలు ఉందని దానిలో ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా ఏర్పాటు చేయడం దారుణన్నారు ప్రజలు నివాసం ఉండటానికి సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అద్దెలు కట్టలేని పరిస్థితిలో కూడా ఏర్పడిందని అలాంటి వారికి డిస్నీల్యాండ్‌లో స్థలాలివ్వాలని ప్రస్తుతం ఉంటున్న ప్రభుత్వ అపార్ట్‌మెంట్‌లో ఉన్నవారికి పట్టాలివ్వాలని పైపులు పగిలి నీరు కారుతున్న పట్టించుకోవడంలేదని ట్యాంకులు పగిలిపోయి ఉండటంతో నీరు సరిపోవటం లేదని స్లాబులు పెచ్చులు కింద పడుతున్నాయని డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో దోమలు విపరీతంగా వస్తున్నాయని డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో మురికి నీరు ఎక్కడకక్కడే ఆగిపోతుందని తెలిపారు. దీనిపై ప్రభుత్వం పట్టించుకోవాలని ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం ఆటలాడుకుంటుందని ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపే డిస్నీలాండ్లో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పట్టాలు లేని వారికి ఉచితంగా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానికులతో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిటీ కార్యదర్శి బి.రమణ రావు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు జిల్లా నాయకురాలు శ్రీదేవి డివిజన్ ఇంచార్జ్ ఎస్‌కె.పేరు చింతల శీను ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో నాయకులు

మహిళలను కలిసిన బాబూరావు, ఇతర నాయకులు

చిన్నారితో ముచ్చటిస్తూ...

ప్రమాదభరితంగా ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తూ...

మైలవరంలో వసంతకు లైన్ క్లియర్..!

అధిష్టానం హామీ ఇచ్చిందంటూ టిడిపి నేతలకు ఫోన్లు

వసంత కృష్ణ ప్రసాద్

దేవినేని ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు టిడిపి నుండి హామీ లభించినట్లుగా ప్రచారం జోరుగా సాగుతోంది. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో టిడిపి మొదటి విడతగా శనివారం 94 మందిని ఇన్చార్జిలుగా ప్రకటించింది. మొదటి విడతలో మైలవరం నుండి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పేరు లేకపోవడం టిడిపి కేడర్ కొంత అయోమయానికి గురిచేసింది. మొదటి విడతలో సీట్లు రాని కొంతమంది ప్రముఖ నాయకులు కలవాలని... చంద్రబాబు నాయుడు సమాచారం ఇవ్వటంతో ఆదివారం మాజీ మంత్రి దేవినేని ఉమా తాడేపల్లిలో చంద్రబాబు నాయుడుతో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం చంద్రబాబు నాయుడు మాటే శిరోధార్యం అని, నేను చంద్రబాబు కుటుంబ సభ్యుడినని దేవినేని ఉమ పేర్కొన్నారు. కొన్నిఅనివార్య కారణాలవల్ల సీటు ఇవ్వలేకపోతున్నామని చంద్రబాబునాయుడు దేవినేని ఉమాతో అన్నట్లుగా ప్రచారం సాగుతుంది. దీంతో నిన్న మొన్నటి వరకు అయోమయంలో ఉన్న నాయకులు కార్యకర్తలు దేవినేని ఉమకు మైలవరం సీటు లేదని నిర్ణయానికి వచ్చారు. మరోవైపుమైలవరం సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు మైలవరం సీట్ విషయంలో హామీ ఇచ్చినట్లుగా ప్రచారం సాగుతుంది. అందులో భాగంగానే ఎమ్మెల్యే వసంత నియోజకవర్గంలోని పలువురు తెదేపా నాయకులతో ఫోన్లో మాట్లాడినట్టు ప్రచారం జరుగుతుంది. రెండు మూడు రోజుల్లో నియోజకవర్గంలోని తెదేపా నాయకులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసేందుకు వసంత కృష్ణ ప్రసాద్ సన్నాహాలు చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. దీంతో నాలుగుసార్లు గెలిచి మంత్రిగా పనిచేసిన దేవినేని ఉమా రాజకీయ జీవితానికి ఫుల్ స్టాప్ పడినట్లేనని స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు.

నీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో నాలుగు రోజులుగా మునిసిపాలిటీ నీరు రాకపోవడంతో స్థానిక ప్రజలు నీటి కొరకు తీవ్ర ఇబ్బంది పడ్డారు. విషయాన్ని మున్సిపల్ ఏఈ దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయింది. శనివారం చెరువు బజార్‌లోని కొన్ని ప్రాంతాలకు నీరు వచ్చినా అదే సమయానికి కరెంట్ లైన్ వేయడం వల్ల కరెంటు లేకపోవడంతో కొన్ని వార్డుల్లో గహాలకు మునిసిపల్ నీరు రాకపోవడంతో ప్రజలు నీటికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయాన్ని స్థానిక మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన చైర్మన్ రాఘవేంద్ర ఎమ్మెల్యే ఉదయభాను దష్టికి కూడా తీసుకెళ్ళారు. పైప్ లైన్‌ను తాత్కాలికంగా మార్చారు.

మంచినీటి చెరువుకు మురుగునీరు

- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

పైలెట్ స్కీముకి కొట్టిన గండి

ప్రజాశక్తి-గన్నవరం : అధికారులు నిర్లక్ష్యంగా చేసిన పని ప్రజల ఆరోగ్యానికి శాపంగా మారనుంది. మంచినీటి చెరువులోకి మురుగు నీటిని తరలిస్తున్నారు. అందుకు పైలెట్ స్కీం చెరువుకు, తొండం గట్టు మురుగునీటి వాగుకు గండి కొట్టారు. ఈ నీటిని ప్రజలకు సరఫరా చేస్తే అనేక రోగాలు వస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వివరాల్లోకి వెళితే.. గన్నవరం పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు నిర్మించిన కోనాయి చెరువు పైలట్ ప్రాజెక్టు స్టోరేజ్ ట్యాంకుకు అధికారులే గండి కొట్టారు. రూ.కోట్లు ఖర్చు పెట్టిన మంచినీటి నిల్వ ప్రాజెక్టుకు గండి కొట్టడమే కాక పట్టణ పరిసరాల్లో మురుగు చేరడంతో పాటు చేపల పెంపకం చేపట్టే తొండం గట్టు నీటిని వదలడం ఏమిటని ప్రజలు నిల దీస్తున్నారు. తెంపల్లి, చెంచుల కాలనీ ఇతర ప్రాంతాల్లో అతిసారం కేసులు వెలుగు చూస్తున్నా జాగ్రత్తలు చేపట్టాల్సిన పంచాయతీరాజ్ అధికారులే.. గండి కొట్టి మురుగు నీటిని ప్రజలకు సరఫరా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ.4.5 కోట్ల ఆదాయం వచ్చే పంచాయతీలో కనీసం తాగునీరు అందించరనే విమర్శ ఉంది. నిధులన్నీ ఏమవుతున్నాయో తెలియడం లేదంటున్నారు. తొండం గట్టులో చేపలు పెంపకానికి పంచాయతీ అధికారులు అనుమతి ఇచ్చారు. దీంతో చేపలపాట గారు ఆ చెరువులో అనేక వ్యర్థాలు చేపలకు వేస్తున్నాడు. దీనికి తోడు ఎస్టీ కాలనీలోని మురుగు అందులో కలుస్తుంది. మర్లపాలెం ఏరియాలోని, గన్నవరం ఏరియాలోని పొలాల్లో మురుగు కూడా అందులోనే చేరుతుంది. గేదలు కూడా దిగుతున్నాయి.దీంతో నీరు అంతా కలుషితంగా మారింది. ఆ నీటిని ప్రజలు తాగితే రోగాలు రావడం ఖాయమని చెబుతున్నారు. విచిత్రం ఏమంటే పంచాయతీ పాలకవర్గానికి తెలియకుండా అధికారులు ఈ చర్యలు చేపట్టారని అంటున్నారు. దీనిపై పంచాయతీ అధికారులను వివరణ కోరగా తొండం గట్టులోని నీరు శుభ్రంగా ఉందని ప్రాజెక్టులోకి వదలినట్లు చెప్పడం గమనార్హం. సత్వరమే గండిని పూడ్చి ప్రాజెక్టులోని నీటిని శుభ్రపరి చిన తర్వాతనే ప్రజలకు సరఫరా చేయాలని కోరుతున్నారు.

మురుగునీటిని తక్షణమే నిలుపుదల చేయాలి : సిపిఎం

పైలెట్ స్కీమ్ తెలుగులో మురుగు నీటిని కలపడాన్ని అధికారులు తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం నాయకులు మిరప నాగేశ్వరరావు, గుండె మెడ ఉదయ్ భాస్కరరావు డిమాండ్ చేశారు. చెరువులో కలుషిత నీటిని కలపడం వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. ఇప్పటికే ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని గుర్తు చేశారు. పరుగు నీటితో కలుషితమైన తొండంగట్టు చెరువులోని నీటిని మంచినీటి చెరువులో కలపడం సరికాదన్నారు. అధికారులు తక్షణమే నియంత్రణ చర్యలు చేపట్టకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

యువకులకు క్రికెట్ కిట్ అందజేస్తున్న శ్యామ్ కిషోర్‌నాయుడు

క్రికెట్ కిట్ బహూకరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ లోని నేరేళ్లపాలెం3,6 వార్డులకు చెందిన బ్యాడ్ బాయ్స్ గ్రూప్ సభ్యులకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు క్రికెట్ కిట్లు బహుకరించారు. ఆదివారం అవనిగడ్డ డిగ్రీ కళాశాలలోని క్రీడా ప్రాంగణంలో జట్టు నిర్వాహకులు అవనిగడ్డ అయ్యప్ప సాయిరాం శివరామకష్ణలకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ కిషోర్ నాయుడు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిత్యం క్రీడా పరికరాలు అందజేస్తున్నారని క్రీడల పట్ల ఆయనకున్న మక్కువతో పాటు ప్రోత్సహించేందుకు సహకరిస్తున్నారని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రేమాల శ్రీనివాసరావు, తోట శ్యామ్‌కష్ణ, సైదిరాజ్, ఆకుల కామేశ్వరరావు, క్రికెట్ టీం సభ్యులు సతీష్, కార్తీక్ పాల్గొన్నారు

పెదప్రోలులో సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామంలో సచివాలయ నూతన భవనం ఆదివారం ఉదయం అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల రూపురేఖలను మార్చి ప్రతి గ్రామంలో సచివాలయం, ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం, అంగన్వాడి సొంత భవనాలు ఏర్పాటు చేసి గాంధీజీ కలలు కన్న గ్రామాభివద్ధిని వైసిపి ప్రభుత్వంలో నెరవేర్చామని పేర్కొన్నారు. పల్లె అభివద్ధి చెందినప్పుడే సమగ్ర అభివద్ధి జరిగినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆది రాంబాబు, గ్రామపంచాయతీ సర్పంచ్ పోలిమట్ల ఏసుబాబు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభిస్తున్న దృశ్యం

నేడు ట్రాక్టర్, బైక్ ర్యాలీలు

ప్రజాశక్తి-గన్నవరం : క్విట్ డబ్ల్యూటిఓ డే ర్యాలీ గన్నవరంలో 26న సోమవారం జరుగుతుందని రైతు సంఘాల నాయకులు తెలిపారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు ఉమామహేశ్వరరావు, సూరగాని సాంబశివరావు ఆదివారం గన్నవరంలోని సంఘ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి సంఘీభావంగా.. క్విట్ డబ్ల్యు టి ఓ నినాదంతో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గండవరంలో ట్రాక్టర్ ర్యాలీ, బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా మోసం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గం నుంచి ట్రాక్టర్లు, బైకులతో రావడం జరుగుతుందన్నారు. రైతాంగం, కౌలుదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు ఆంజనేయులు, కాట్రగడ్డ జోషి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

సుదీర్ఘ పోరాటంతో విజయం సాధించాం

- అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబీరాణి

సభలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షురాలు బేబీ రాణి

బేబీ రాణికి పూలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

ప్రజాశక్తి ఉయ్యూరు : 42 రోజుల సుదీర్ఘమైన ఉధత పోరాటంతో ప్రభుత్వం మెడలు వంచి హక్కుల సాధనలో ఫలితాలు సాధించామని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబీ రాణి అన్నారు. ఆదివారం ఉయ్యూరు లోని నాగాళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో కష్ణాజిల్లా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఈ సభలో బేబీ రాణి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ నిరంతర పోరాటాల వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆమె అన్నారు. హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలతోనే సాధ్యమవుతుందని అంగన్వాడి పోరాటం ఒక నిదర్శనం అని, సమ్మె నిరసన కార్యక్రమాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న నాయకురాలు అందరికీ అభినందనలు తెలుపుతున్నానని ఆమె అన్నారు. సిఐటియు మరియు ఇతర ప్రజా సంఘాల మద్దతు సంఘీభావాలతో సఫలీకతులమ య్యామని జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి సహకారంతోపాటు అన్ని ప్రాజెక్టులలోనే సీఐటీయూ కార్యదర్శులు మా ఉద్యమానికి తమ వంతు కషి సహకారం అందించారని వారికి రమాదేవి అభినందనలు తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు అనేక అంశాలలో ప్రభుత్వం సహకరించినందుకు కతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకురాలు నిర్మల జ్యోతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ నుండి తాడంకి నరేష్ బి రాజేష్ వి కీర్తి హాలో శ్రీ పోలి నాయుడు పాల్గొని అంగన్వాడి వర్కర్స్ కు అభినందనలు తెలిపారు.

నేడు కలెక్టరేట్లో 'స్పందన'

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకట నలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 5వ డివిజన్ నందు సుమారు 87.50 లక్షల రూపాయలతో సి సీ రోడ్లు,సి సీ డ్రైన్ మరియు పార్క్ ప్రహరీ గోడకు నిర్మాణానికి మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జీ పేర్ని కష్ణ మూర్తి (కిట్టు) ఆదివారం శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ముడా నిధులు మరియు గడప గడప నిధులతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మడపాటి విజయలక్ష్మి,పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా,సీనియర్ నాయకులు శీలం బాబ్జి,5 వ డివిజన్ కార్పొరేటర్ వేముల గాంధీ,5 వ డివిజన్ ఇంచార్జ్ వేముల వన బాబు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల ఇంచార్జ్ లు,పార్టీ నాయకులు ,పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : చిత్తూరుకు చెందిన యార్లగడ్డ సాయిరామ్ రెండవ వర్ధంతి సందర్భంగా స్థానిక నిమ్మల తోటలో సీయోను వద్ధాశ్రమంలోని వద్ధులకు యార్లగడ్డ వంశీ ఆర్థిక సాయంతో భోజనాలు, పండ్లు ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ వంశీ, అక్షయ మొబైల్స్ అడపా రవి, కలపాల ప్రసాద్, బొందలపాటి రాజేష్, బొందలపాటి రాకేష్, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

120 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లైన్స్ సేవా భవనంలో ఆదివారం డాక్టర్ రజినీ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరావు లయన్ మూల్పురి సుధాకర్ పర్యవేక్షణ లో నిర్వహించారు. సుమారు 120 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వడ్లమూడి విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సహకారంతో 100 మంది వద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు పోలవరపు వెంకటరావు, వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, జంగం మోహన్ రావు , లయన్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వై పి సి ప్రసాద్, చలసాని శ్రీధర్ దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మామిడిని కమ్ముకున్న తెగుళ్లు

- 'మిచౌంగ్' వల్ల 55 శాతం తోటల్లో రాలిన పూత
- ఎన్టీఆర్ జిల్లాలో 55 వేల ఎకరాల్లో సాగు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో మామిడి పంటకు పురుగుల కష్టాలు వచ్చి పడ్డాయి. వివిధ రకాల తెగుళ్ల కమ్ముకున్నాయి. దీంతో పూత ఆలస్యం కావడంతో పాటు పిందెలు కాయడం, దిగుబడులు భారీగా తగ్గే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో 55 శాతం తోటల్లో పూత రాలింది. నాటి నుంచి మామిడి కష్టాలు తప్పడం లేదు. సాధారణంగా పగలు ఉష్ణోగ్రలు వేడిగాను, రాత్రి సమయాల్లో చల్లగా ఉండే వాతావరణ పరిస్థితుల్లో పూత పూయడం త్వరగా ఉంటుంది. మంచు ఎక్కువుగా ఉండటం, ఉష్ణోగ్రతలు లేకపోవడం వంటి వాతావరణం పరిస్థితులు సహకరించక పోవడంతో తెగుళ్ల చుట్టుముట్టాయి. దీంతో మామిడి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ రూరల్‌తో పాటు మైలవరం, విస్సన్నపేట, తిరువూరు, ఎ.కొండూరు, పెనుగంచిప్రోలు, వత్సవాయి, జగ్గయ్యపేట తదితర మండలాల్లో మామిడి సాగు చేస్తున్నారు. అడవినెక్కలం, సూరంపల్లి, గొల్లనపల్లి, మాదలవారిగూడెం, కొండపావులూరు, వీరపనేనిగూడెం, మెట్లపల్లి, నున్న, రంగన్నగూడెం, మల్లవల్లి తదితర గ్రామాల్లో అధికంగా సాగు చేస్తున్నారు. బంగినపల్లి, రసాలు, చిన్న రసాలు, పెద్ద రసాలు వంటి రకాలు పండిస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో కలిపి దాదాపు 55 వేల ఎకరాల్లో మామిడి పంట సాగు చేస్తున్నారు.

మామిడికి మంగు, దోమ కాటు, తామర పురుగు, ఆకు గూడు పురుగు, తేనె మంచు పురుగు, కాండం తొలుచు పురుగు వంటి తెగుళ్ల చుట్టు ముట్టినట్లు అధికారులు చెబుతున్నారు. నేలలో తేమ శాతం అధికంగా ఉంటడం వల్ల పూత (ఫ్లవరింగ్) రావడం ఆలస్యమవుతుంది. నేలను తేలికగా దున్ని యూరియాను వేయడం వల్ల తేమ శాతాన్ని తగ్గించొచ్చు. 1-2 మి.లీ సికోసిల్ ద్రావణాన్ని లీటర్ నీటిలో కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. రెండు గ్రాముల బోరోన్‌ను లీటర్ నీటిలోను, 10 గ్రాముల కెఎన్‌ఓ3ను లీటర్ నీటిలోను, రెండు గ్రాముల జింక్ సల్ఫేట్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయడం వల్ల పిందెలు ఏర్పడతాయి. నీలి రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయడం వల్ల, వేప ఆధారిత సమ్మేళనాలను పిచికారీ చేయడం వల్ల తామర పురుగులను నివారించొచ్చు. నాలుగు కిలోల మెటార్‌రైజియంను ఒక క్వింటా పశువుల ఎరువు కలిపి ఒక్కో చెట్టు పాదులో నాలుగు కిలోల చొప్పున వేయాలి. 2-2.5 మిల్లీలీటర్ల గానుగ సబ్బు ద్రావణాన్ని లీటర్ నీటిలో కలిపి లేదా 0.25 ఎంఎల్ స్పినోసాడ్‌ను లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయాలి. ఆకు గూడు పురుగును లీఫ్ వెబ్బర్ అని కూడా అంటారు. దీని వల్ల ప్రభావం అయిన ఆకులను సేకరించి వాటిని నాశనం చేయాలి. రెండు మిలీ ప్రొఫినోఫోస్‌ను కానీ రెండు మిలీ క్లోరోపైరిఫోస్‌ను కానీ రెండు మిలీ క్వినాఫోస్‌ను లీటర్ నీటిలో కలిపి దానికి మూడు మి.లీ 1500 పిపిఎం వేప నూనె కలిపి పిచికారీ చేయాలి. తేనే మంచు పురుగును మ్యాంగో హోప్పర్స్ అని కూడా అంటారు. కలుపు మొక్కలు తీసి వేసి శుభ్రంగా ఉంచాలి. 3-5 మి.లీ 1500 పిపిఎం వేప నూనె లేదా రెండు ఎంఎల్ మోనోక్రొటోఫోస్ లేదా రెండు మిలీ క్లోరోపైరిఫోస్‌కు లీటర్ నీటిని కలిపి చెట్టు కాండం, పెద్ద కొమ్మలు తడిచే విధంగా పిచికారీ చేయాలి. తేనే మంచు పురుగు విసర్జించే తేనె వంటి పదార్ధం వల్ల ఆకులు, పూతపైన కాప్నోడియం అనే ఫంగస్ ఏర్పడుతుంది. గంజి పిండి ద్రావణంను పిచికారీ చేయడం వల్ల దీనిని తగ్గించొచ్చు. కాండం తొలుచు పురుగును షూట్‌బోరర్ అని కూడా అంటారు. ఇది తొలచిన కాండం లేదా కొమ్మలను తొలగించాలి. ఎకరానికి 160 వాట్స్ సామర్థ్యం గల 160 వాట్‌ల లైట్ ట్రాప్‌లను ఏర్పాటు చేయాలి. 0.5 మి.లీ లాంబ్డాసైహాలోత్రిన్‌కు లీటర్ నీటిలో తీసుకొని దీనికి 3 మి.లీ 1500 పిపిఎం వేప నూనె కలిపి పిచికారీ చేయాలని డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు సిఫార్సు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

రోడ్ షో మార్గాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు, అధికారులు

29న సిఎం పామర్రు పర్యటన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈ నెల 29వ తేదీన కృష్ణాజిల్లా పామర్రులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జగనన్న విద్యా దీవెన నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ఆదివారం పామర్రులోని ఆరెపల్లి కళ్యాణ మండపంలో జిల్లా అధికారులతో కలెక్టర్ పి.రాజాబాబు సమావేశం నిర్వహించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రొటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని, సిఎం పర్యటనను విజయవంతం చేయాలన్నారు. అనంతరం కార్యక్రమం జరిగే ప్రధాన వేదిక, హెలిప్యాడ్, రోడ్ షో మార్గాన్ని పామర్రు, మచిలీపట్నం ఎమ్మెల్యేలు కైలే అనిల్ కుమార్, పేర్ని వెంకట్రామయ్య (నాని)లతో కలిసి పరిశీలించారు. గ్యాలరీ పార్కింగ్, బ్యారికేడింగ్, సభా స్థలి వద్ద ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు. విద్యుత్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. వేదిక సమీపంలో అంబులెన్స్, అవసరమైన మందులు, ప్రత్యేక వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు చెప్పారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్‌పి అద్నాన్ నయాం ఆస్మి, జెసి గీతాంజలి శర్మ, రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, జడ్పీ సీఈఓ జ్యోతిబసు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జి.గీతాబాయి పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

అక్రమ మైనింగ్ నివారణకు చర్యలు

ఉచితంగా ఇసుకను పొందే సౌకర్యం కల్పించారు. ఈ ప్రాంతాల్లో నివశించే ప్రజలు నిర్వహణ ఖర్చుల క్రింద టన్నుకు రూ.75 చెల్లించాల్సి ఉంటుంది. సహాయ పునరావాస పథకాలలో వినియోగించే ఇసుక నిర్వహణ ఖర్చుల కింద టన్నుకు రూ. 75 మాత్రమే చెల్లించాలి.

ప్రశ్న: జిల్లాలో ఇసుక రీచ్ లెన్ని?

జిల్లా పరిధిలోని ప్రకాశం బ్యారేజి ఎగువ ప్రాంతం కృష్ణానది పరివాహక ప్రాంత మండలాల పరిధిలో (తెలంగాణా సరిహద్దు) 15 ఇసుక రీచ్‌లున్నాయి. వీటితో పాటు కంకరు (మెటల్) క్వారీలు 181 ఉండగా, వీటిల్లో 68 క్వారీలు రన్నింగ్‌లో ఉండగా, మిగిలిన క్వారీలు నాన్ వర్కింగ్‌లో ఉన్నాయి. మరో 11 గ్రావెల్ క్వారీలు ఉన్నాయి.

ప్రశ్న: జిల్లాలో మైనింగ్ ద్వారా ఏడాదికొచ్చే రాబడి ఎంత ?

ఏడాదికి రూ.290 కోట్ల వరకు రాబడి వస్తుందని ఒక అంచనా. నూరు శాతం రాబడిని రాబట్టాల్సి ఉంటుంది. ఆచరణలో మాత్రం రూ. 220 కోట్ల వరకు వస్తుంది.

ప్రశ్న: అక్రమ మైనింగ్ నివారణకు తీసుకుంటున్న చర్యలు?

మైనింగ్ నిబంధనలు కట్టదిట్టంగా అమలు పరచడానికి పలు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలోని అధికారులు ఎప్పటికప్పుడు నిఘా పెంచి అక్రమ మైనింగ్ నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్రమంగా మైనింగ్ తొవ్వితే నిందితులకు నోటీసులిస్తున్నాం. రూ.90 కోట్ల వరకు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వారిని గుర్తించి గడిచిన ఈ రెండేళ్లల్లో 213 మందికి నోటీసులు జారీ చేశాం. నిందితుల వివరాలను రెవెన్యూ అధికారులకు ఇవ్వడం జరిగింది. 500 వరకు కేసులు పెట్టడం జరిగింది. కోటిన్నర వరకు అపరాధ రుసుం వసూలు చేశాం.

ప్రశ్న: ఇసుక రీచ్‌లు ఏఏ మండలాల పరిధిలో ఉన్నాయి?

కృష్ణానది పరివాహక ప్రాంత మండలాలైన చందర్లపాడు, వత్సవాయి, ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట, మైలవరం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో ఇసుక రీచ్‌లున్నాయి. కొండపల్లి, కొత్తూరు తాడేపల్లి తదితర ఐదారు మండాల పరిధిలో గ్రావెల్ ఉన్నాయి.

ప్రశ్న: రీచ్‌ల్లో ఇసుక ఎంత వరకు తవ్వుకోవచ్చు?

ప్రభుత్వ నిబంధనలనుసరించి, పర్యావరణ అనుమతులకు లోబడి, శాండ్ తిక్‌నెస్ (మందం) ఆధారంగా మూడు మీటర్లు ఉంటే ఒక మీటరు, అలాగే ఎనిమిది మీటర్లు ఉంటే రెండు మీటర్లు చొప్పున అనుమతి తీసుకొని ఇసుక తవ్వుకోవచ్చు.

ప్రశ్న: మీటర్‌కు ఎంత ఇసుక వస్తుంది?

ఒక ఎకరం పరిధిలో ఉన్న ఇసుక రీచ్‌లో మీటర్ తొవ్వితే 4,047 క్యూబిక్ మీటర్ల ఇసుక వస్తుంది. ఒక యూనిట్‌కు మూడు క్యూబిక్‌మీటర్లు. క్యూబిక్ మీటర్‌కు ఒక ట్రాక్టర్ ఇసుక ఉంటుంది.

ప్రశ్న: ఇసుక టెండర్ విధానం ఎలా ఉంటుంది?

ఇసుక రీచ్‌లు స్వాధీనం చేసుకునేందుకు నిబంధనలనుసరించి ఆన్‌లైన్ సీల్డు టెండర్ ద్వారా ఆక్షన్‌లో పాట పాడుకోవచ్చు.

ప్రశ్న: రాష్ట్రంలో రీచ్‌లెన్ని?

కృష్ణా, గోదావరి, ఇతర నదుల పరివాహక ప్రాంత పరిధిలో 105 ఇసుక రీచ్‌లను అన్‌లైన్ టెండర్ ద్వారా ఆక్షన్ పిలువడం జరుగుతుంది. ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ఇసుక రీచ్‌లను మూడు బాగాలుగా విడగొట్టడం జరిగింది. శ్రీకాకుళం జిల్లా నుంచి పశ్చిమ గోదావరి వరకు ప్యాకేజి-1ను రాజస్థాన్‌కు చెందిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీకి, అలాగే ప్యాకేజి -2ను కృష్ణా జిల్లా నుంచి ప్రకాశం జిల్లా వరకు ఉన్న రీచ్‌లను జిసికెసి ప్రాజెక్ట్సు అండ్ వర్క్సుకు, అలాగే ప్యాకేజి-3 పరిధిలోని రీచ్‌లను నెల్లూరు- రాయలసీమ జిల్లాల పరిధిలోని (ఐదు జిల్లాలు) రీచ్‌లను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీకి షీల్డ్ టెండర్ ద్వారా ఇవ్వడం జరిగింది.

విజయవాడ ఎస్ఆర్ఆర్‌లో పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న అభ్యర్థులు

గ్రూప్-2 పరీక్ష ప్రశాంతం

సూచించారు. జెసి వెంట డిఎస్‌పి ఎండి అబ్దుల్ సుబాన్, తహసీల్దార్ పి.సతీష్ తదితరులు ఉన్నారు. జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి శ్రీ వెంకటేశ్వర హిందూ ఇంజనీరింగ్ కళాశాల, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

అరెస్టులను వ్యతిరేకిస్తూ రేపు నిరసనలు

తెలిపారు. పెన్షనర్ల డిమాండ్లలో ప్రధానమైన క్వాంటం ఆఫ్ పెన్షన్‌లో మార్పులు చేసేందుకు చర్యలు తీసుకునేందుకు కూడా ప్రభుత్వం అంగీకరించిందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణలో ఉన్న అవాంతరాలను అధిగమించి వారికి న్యాయం చేసేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని తమకు ఇచ్చిన ఒప్పంద పత్రంలో పేర్కొన్నట్లు వివరించారు. రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను మార్చి నెలాఖరు నాటికి ప్రభుత్వం నెరవేరుస్తుందనే ఆశాభావంతో తమ ఆందోళనను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు తెలిపారు.

'ఉపాధి'కి గండి

ప్రణాళికలు సిద్ధం చేసింది. జిల్లాలో మొత్తం 2,11,444 జాబ్ కార్డుల్లో 1,71,068 యాక్టివ్ జాబ్ కార్డులున్నాయి. 2023 ఏప్రిల్ నుంచి 2024 ఫిబ్రవరి 20వ తేదీ వరకు జాబ్ కార్డుదారులకు 67.28 లక్షల పని దినాలు కల్పించారు. కార్మికులకు రూ.170.74 కోట్లు చెల్లింపులు జరిగాయి. ఉపాధికి డిమాండ్ పెరుగుతున్న పరిస్థితుల్లో ప్రణాళికలో కోత పెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 45,515 ఉపాధి పనులను గుర్తించారు. అయితే 66 లక్షల పని దినాలు మాత్రమే కల్పించనున్నట్లు తాజా ప్రణాళికలో పేర్కొన్నారు. దీంతో 1.28 లక్షల పని దినాలు కార్మికులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది.

కొద్ది మందికే వంద రోజుల పని

వామపక్షాల మద్దతుతో ఏర్పడిన యుపిఎ-1 ప్రభుత్వ హయాంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. గ్రామీణ ఉపాధి పనుల కోసం ఏటా జాబ్ కార్డులకు దరఖాస్తు చేసే వారి సంఖ్య పెరుగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 6,864 మంది నూతనంగా జాబ్‌కార్డులు పొందారు. ఈ చట్ట ప్రకారం ఉపాధి దొరక్క ఇబ్బంది పడుతున్న వయోజనులైన పేదలకు ఒక ఆర్థిక సంవత్సరంలో వంద రోజులు ఉపాధి కల్పించాల్సి ఉంది. 1,71,068 యాక్టివ్ జాబ్ కార్డుదారుల్లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం 11,829 మందికి మాత్రమే జిల్లాలో వంద రోజుల పని దినాలను ప్రభుత్వం కల్పించింది.

28న మినీ జాబ్‌మేళా

ప్రజాశక్తి-విజయవాడ

నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో ఈ నెల 28న ఉదయం 9 గంటల నుండి మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బిటెక్, ఫార్మసీ, ఐటిఐ, డిప్లొమా అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, skilluniverse.apssdc.in ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివకాల కోసం 9347779032, 9032633548, 9391254464 నెంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

27న గ్రీవెన్స్

విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి కార్యాలయంలో ఈ నెల 27 గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా పరిధిలోని గ్రామీణ , పట్టణ ప్రాంత ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వైయస్సార్ హెల్త్ క్లినిక్‌లు, సచివాలయంలలో పనిచేసే ఎఎన్‌ఎంలు, సిహెచ్‌ఓలు, ఆశాకార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ స్థాయిలలో పనిచేసే సిబ్బంది జీతభత్యాలు సంబంధించిన పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నేడు స్పందన

ప్రజాశక్తి-విజయవాడ

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 9.45 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

ధాన్యం నగదు చెల్లించకపోవడం దారుణం : యార్లగడ్డ

మాట్లాడుతున్న యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:ఆరుగాలం శ్రమించి పండించిన దాన్యం ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసి రైతులకు నెలలు గడుస్తున్నా డబ్బు చెల్లించకపోవడం వైసీపీ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని టీడీపీ-జనసేన గన్నవరం ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.బాపులపాడు మండలం ఆరుగొలనులో తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రహదారి దిగ్బంధనం, నిరసనసభలో ఆయన పాల్గొన్నారు. గ్రామ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచాంగ్ తుఫాను ధాటికి జిల్లా వ్యాప్తంగా 3.5 లక్షల ఎకరాల్లోని పంట నష్టపోతే ఇంత వరకూ ప్రభుత్వం స్పందించలేదని, క్రాప్ ఇన్సూరెన్స్ బకాయిలు కూడా చెల్లించకపోవడం వైసీపీ ప్రభుత్వ చేతకానితనం కాదా అని ప్రశ్నించారు. ఆర్బీకేల ద్వారా జనవరి తర్వాత అమ్మిన ధాన్యానికి చెల్లింపులు జరపకపోగా అధికారులు సరైన రీతిలో స్పందించక పోవడం అన్నదాతను మోసం చేయడమేనంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బేతా శేషుకుమార్, మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, దొంతు చిన్నా, ఆళ్ల గోపాలకష్ణ, వేడిరెడ్డి పాపారావు యనమదల వెంకయ్యారావు, వేములపల్లి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

పోలీసులు వైసిపికి కొమ్ముకాయడం తగదు

టీడీపీ, జనసేన శ్రేణుల్లో సహనం నశిస్తే జరిగే విపత్కర పరిణామాలకు పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో రైతులకు న్యాయం చేయాలని రహదారి దిగ్బంధనం, నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు అడ్డుతగలడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఆయన వైసీపీ వారు నడిరోడ్డుపై సభలు పెట్టుకుంటుంటే ఏమి చేస్తున్నారంటూ ప్రశ్నించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసుశాఖ వైసీపీకి కొమ్ముకాయడం సమాజానికి మంచిది కాదన్నారు. ప్రజాసేవలో ఉంటూ ప్రజల డబ్బుతో జీతాలు తీసుకుంటున్న వారు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని హితవు పలికారు. తెలుగుయువత నాయకుడిపై దాడి జరిగితే టీడీపీ కార్యకర్తలే కొట్టుకున్నారంటూ హనుమాన్జంక్షన్ ఎస్సై జనార్ధన్ వీడియో విడుదల చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

బొండాడను సత్కరిస్తున్న బుద్ధప్రసాద్

పాల్ మేయర్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : బెతెల్ తీయో లాజికల్ సెమినార్‌లో కెనడా ప్రభుత్వం నుండి డాక్టరేట్ పొందిన రెండో వార్డుకు చెందిన బొండాడ పాల్ మేయర్‌ను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆదివారం సత్కరించారు. బుద్ధ ప్రసాద్ రెండో వార్డ్‌లోని బేతేలు చర్చికి వెళ్లి పాల్ మేయర్‌ని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మతి శ్రీనివాసరావు, కర్ర సుధాకర్, బండే రాఘవ, కొల్లూరి వాసు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈనెల 26తేది సోమవారం ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు, చంద్రాల గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎఇఇ కె ఎస్ ఎస్ ఆర్ కె సుబ్బారెడ్డి తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు గాను విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని, కావున ఈ రెండు గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

తెలుగు యువత కమిటీల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ అవినీతి అసమర్ధ ప్రభుత్వాన్ని సాగనంపడంలో యువత ప్రధానమైన పాత్ర పోషించాలని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర,టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు లు పిలుపునిచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ డివిజన్ తెలుగు యువత కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పాల్గొన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి పాలన ఇక ఒక్క క్షణం కూడా మనకు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు,శ్రేణులు పాల్గొన్నారు.

ఇంటి సామాగ్రి అందజేత

ప్రజాశక్తి-మోపిదేవి : మండలపరిధిలోని కోసూరువారి పాలెంలో గృహ నిర్మాణదారులకు అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ తనయుడు వికాస్ గహ నిర్మాణదారులకు ఇంటి నిర్మాణానికి అవసరమైన ఉపయోగకర వస్తువులను అందించారు. ఆదివారం జగనన్న లేఔట్ లో ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు వాటరింగ్ చేసుకునేందుకు అవసరమైన రబ్బర్ ట్యూబు అందించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గరికపాటి వెంకటేశ్వర రావు, ఇలియాస్ బుల్లిబాబు, అవనిగడ్డ జడ్పిటిసి సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, ఇలియాస్ లచ్చి పాల్గొన్నారు.

జయలక్ష్మి మృతికి నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక పెద్దవీధిలోని వైసిపి నాయకులు, మాజీ కౌన్సిలర్ వెంపల హైమవతి తల్లి సంభంగి జయలక్ష్మీ ఆదివారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని వైసిపి రాష్ట్ర నాయకుల దుక్కిపాటి శశిభూషన్, పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీనులు సందర్శించి నివాళ్ళు అర్పించారు. వైసిపి నాయకులు వెంపల అప్పారావు, చింతల భాస్కరరావు, సింగిరెడ్డి గగారిన్, వీరిశెట్టి నరసింహారావు, పాలేటి చంటి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో ప్రజలే చెప్తారు

- ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్

ప్రజాశక్తి - నందిగామ : తెలుగుదేశం పార్టీ నేతలు కళ్ళు ఉండి చూడలేని కబోధులు అని ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నందిగామలో ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత తెలుగుదేశం పాలనలో 5 ఏళ్ళు దోచుకోవడం.. దాచుకోవడం.. అనే నినాదం.. విధానం తోనే పని చేశారని విమర్శించారు. నందిగామలో ఏ ఒక్క సామాన్యుడైన అడగండి.. గత 5 ఏళ్ళ తెలుగుదేశం పాలనలో అభివృద్ధి జరిగిందా ??.. నేటి తమ పాలనలో నందిగామ అభివృద్ధి జరిగిందా ??.. అని ప్రజలే సమాధానం చెబుతారన్నారు. మా పాలనలోనే సీఎం రోడ్డును విస్తరించి.. అభివద్ధి చేశామని, చందర్లపాడు రోడ్డు- రామన్నపేట రోడ్లను విస్తరించి అభివద్ధి చేస్తున్నామని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయించి.. ప్రారంభించబోతున్నామని, 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించి, నిర్మించబోతున్నామన్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు, మున్సిపల్ అప్ గ్రేడేషన్ చేశామని చేశామన్నారు. శివాలయం అభివృద్ధి చేస్తున్నామని, నూతన రథం చేయించామని, 2 అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించామన్నారు. 2014 - 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో నందిగామను కొంతమంది "బాబులు" పరిపాలించారని, ఆ బాబుల పరిపాలనంత దోచుకోవడం - దాచుకోవడం కాబట్టే.. వాళ్లకి నేడు జరుగుతున్న అభివద్ధి కనబడటం లేదన్నారు. ఇప్పటికే 100 సార్లు సవాల్ విసిరాం.. మేము వసూలు చేశామని.. అవినీతి చేశామని.. తమ బ్రదర్స్ వలన అన్యాయం జరిగిందని.. ఏ ఒక్కరితో అయినా చెప్పించగలరా?? నిరూపించగలరా ??.. అని సవాలు విసిరారు. టీడిపి నేతలు ఇప్పటికీ నిరూపించలేకపోయారన్నారు. ఎంపీ కేశినేని నానిని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఆయన గురించి మాట్లాడే నైతిక హక్కు కూడా తెలుగుదేశానికి లేదన్నారు. టాటా ట్రస్ట్ తీసుకువచ్చి పార్లమెంటు పరిధిలో ఎన్నో సేవలందించి.. అభివద్ధి చేసిన వ్యక్తి ఎంపీ కేశినేని నాని అన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో ఆరుగురు టిడిపి ఎమ్మెల్యే లు ఓడిపోయినా.. ఎంపీగా ఆయన ప్రజల మద్దతుతో విజయం సాధించారన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో కేశినేని నాని ఎన్నో ఫ్లైఓవర్లు మంజూరు చేయించి నిర్మించారు.. అది ఆయన గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు కోసమే పొత్తు : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలోని ప్రజల సంక్షే మం కోసం,మెజార్టీ ప్రజల కోరిక మేరకు టిడిపి- జనసేన పార్టీలు రానున్న ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్నాయని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. టిడిపి జనసేన పొత్తుకు రాష్ట్ర ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని ఆదివారం అయన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఒక కోటి మూడు లక్షల 33 వేల మంది ప్రజల అభిప్రాయాలు తీసుకొని రెండు పార్టీలు బలమైన అభ్యర్థులను ప్రకటించారన్నారు. ప్రస్తుతం ప్రకటించిన ఉమ్మడి జాబితాలో 23 మంది కొత్త వారికి సీట్లు కేటాయించినట్లు చెప్పారు. 99 సీట్లలో 15 శాతం సీట్లు మహిళలకు ఇచ్చినట్లు తెలిపారు. తమ పార్టీల ఉమ్మడి జాబితాలో విద్యావంతులకు సీట్లు ఎక్కువ ఇచ్చామని, ఈ జాబితాలో 63 మంది పట్టభద్రులు ఉండగా, ముగ్గురు వైద్యులు, ఒక ఐఏఎస్ అధికారిని అభ్యర్థులుగా ప్రకటించినట్లు తెలిపారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేసే నాయకులను అభ్యర్థులుగా నిలబెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆలయం సందర్శన

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ పంచాయితీలోని శ్రీశ్రీశ్రీ బాలాత్రిపుర సుందరీ సహిత లక్ష్మీ నాంచారమ్మ అమ్మవారి 92వ వార్షికోత్సవం సందర్భంగా అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో అవనిగడ్డ మండల జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీ నారాయణ, సింహాద్రి వికాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండలం వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ ఆదివారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పరిధిలో దేవాలయాలను సందర్శించారు. లక్ష్మీపురం శ్రీ బాలా త్రిపుర సుందరీ సహిత శ్రీ లక్ష్మీ నాంచారమ్మ తల్లి అమ్మవారి వార్షిక మహోత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాలిపేటలోని శ్రీ భద్రావతీ సమేత భావనారుషి స్వామి వారి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఆలయ కమిటీ పెద్దలు, అర్చకులు వెంకట్రామ్ కు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

డిప్లమో రంగంలో మెండుగా ఉద్యోగాలు

ప్రజాశక్తి-గన్నవరం : డిప్లమో రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎఫ్రానిక్స్ సిస్టమ్ సంస్థ చీఫ్ ఇంజనీర్ బీ.సాంబిరెడ్డి సూచించారు. మండలంలోని దావాజిగూడెంలో ఉన్న ఎన్టీటీఎఫ్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సాంకేతిక పరంగా వేగంగా వద్ధి చెందుతుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని చెప్పారు. సాంకేతిక రంగంలో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా విజయం సాధించవచ్చాని చెప్పారు. అనంతరం ప్రతిభవంతులైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థుల నత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె. చంద్రశేఖర్, ఎన్టీటీఎఫ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. రాజగోపాలన్, ప్రిన్సిపాల్ మహీధర్, ఏఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

శామ్‌సంగ్ గెలాక్సీ ఫిట్3 ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ గెలాక్సీ ఫిట్ 3ని విడుదల చేసినట్లు శాంసంగ్ షోరూమ్ మేనేజర్ కె.ఈశ్వర్ కుమార్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని షోరూమ్ నందు నూతన ఉత్పత్తుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఫిట్‌నెస్‌కు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇస్తున్నారని ఇందులో భాగంగానే శాంసంగ్ కంపెనీ మొదటిసారిగా సరికొత్త ఫిట్‌నెస్ ట్రాకర్‌ను రూపొందించినట్లు తెలిపాఉ. ప్రతి ఒక్కరూ తమ ఉత్తమ అనుభూతిని పొందేవిధంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంభించేలా చేస్తుందన్నారు. గెలాక్సీ ఫిట్3 అనేది శాంసంగ్ యొక్క తాజా వెరబుల్ డివైజ్ అన్నారు. ఇది విస్తృత స్థాయి డిస్‌ప్లేతనో అల్యూమినియం బాడీని కలిగిఉందన్నారు.వినియోగదారులు తమ ఆరోగ్యం, సంరక్షణ డేటాను, రోజువారీ వ్యాయామాల నుండి ప్రశాంతమైన నిద్ర వరకు ప్రశాంతంగాఉండేందుకు ఉపయోగపడుతుందన్నారు.

రైస్ బ్యాగ్‌లు అందజేస్తున్న దృశ్యం

హెచ్‌ఐవి ఎయిడ్స్ బాధిత పిల్లలకు బియ్యం అందజేత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కేతనకొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రత్యేకమైన కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పాస్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా హెచ్‌ఐవి బాధిత పిల్లలకు నిత్యావసర సరుకులు, పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఎయిడ్స్ రహిత సమాజం కొరకు స్వచ్ఛంద సేవా సంస్థలు కషి చేయాలి అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మానసిక ధైర్యం ఇవ్వాలని అందరితో సమానంగా చూడాలని అన్నారు. మండల పరిధిలోని హెచ్‌ఐవి బాధిత 15 మంది పిల్లలకు ప్రతి ఒక్కరికి 26 కేజీల రైస్ బ్యాగ్స్ అందించారు. హెచ్‌ఐవి బారిన పడిన వారి ఆరోగ్యం, స్వస్థత కొరకు ప్రత్యేకంగా ప్రార్ధనలు చేస్తున్నామని తెలిపారు. గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సుమలత, పెద్దలు అబ్రహం, రవి, నాగరాజులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ రవాణా అడ్డగింత

ప్రజాశక్తి - మైలవరం : అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీలను టిడిపి నాయకులు అడ్డుకున్నారు. ఇటుక బట్టీల కోసమని గత ఏడాది చెరువు పూడికతీత సమయంలో కొంతమంది మట్టిని కొనుగోలు చేసి పుల్లూరు నుండి తండా వెళ్లే రోడ్డులోని పంట పొలాల్లో నిల్వ చేశారు. ఇటీవల కొంతమంది ఆక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో టిప్పర్ల సహాయంతో మైలవరం, కుంటముక్కల, వెలగలేరు తదితర ప్రాంతాలలోని ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తుంటే టిడిపి నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాలకు వాదోపవాదాలు జరిగాయి. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ కాలనీకి మట్టి తరలించాలని అనుమతి తెచ్చామని మట్టినితరలించే ప్రయత్నం చేశారు. మట్టిని తరలించే క్రమంలో పుల్లూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వజ్రాల కుమార్ రెడ్డి, మరి కొంతమంది లారీలను శనివారం రాత్రి అడ్డుకున్నారు. మూడు గంటల పైగానే రహదారిపైనే టిప్పర్లు నిలిచాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ హరిప్రసాద్ టిప్పర్‌లో ఉన్న మట్టిని అన్లోడ్ చేయించి టిప్పర్లను పంపించటంతో టిడిపి నాయకులు వెనుతిరిగారు.

పెన్షన్ నవీకరణకు ప్రభుత్వం సహకరించాలి

ఎఐబిఆర్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్‌సి జైన్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : విశ్రాంత బ్యాంక్ ఉద్యోగులు చాలీచాలని పెన్షన్‌తో, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెన్షన్ నవీకరణకు అనేక దశాబ్దాలుగా ప్రభుత్వంతో పోరాడుతూనే ఉన్నా విజయం సాధించలేకపోయాం అని ఆల్ ఇండియా బ్యాంక్ రిటైరీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్‌సి జైన్ అన్నారు. ఆదివారం ఉదయం గవర్నర్‌పేటలోని మాకునేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ వారి 3వ త్రైవార్షిక సమావేశానికి సభాప్రారంభకులుగా విచ్చేసిన జైన్ ప్రసంగిస్తూ విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల పెన్షన్ దశాబ్ధాలు గడిచినా పెరుగుదల లేదని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతులకు, పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు సమర్పించినా ఫలితంలేదు అన్నారు. కుటుంబ పెన్షన్, వైద్యఖర్చులు తదితర విషయాలలో మెరుగుదల ఆశిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా బ్యాంక్ రిటైరీస్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్ ఎం దేశ్ పాండే ప్రసంగిస్తూ 2002 ముందు పదవీ విరమణ చేసిన వారికి కరువుభత్యం పెంపుదల అభినందనీయం అన్నారు. సంయుక్త ప్రధాన కార్యదర్శి కె విశ్వనాథ్ నాయక్, ఫెడరేషన్ అధ్యక్షులు బివివి.కొండలరావు సభాధ్యక్షులుగా ప్రసంగిస్తూ ఐకమత్యంగా ముందడుగు వేస్తే విజయం మనదే అన్నారు. ప్రధాన కార్యదర్శి ఎ.ఎల్లారావు అతిథులను ఆహ్వానించి సమావేశ ప్రాధాన్యత వివరించారు. చైర్మన్ ఎం.బి.శంకరరావు, ఉపాధ్యక్షులు ఎం.ఎస్.రావు, వి.జగన్ మోహనరావు, ఎన్.కృష్ణమోహన్ ప్రసంగించారు. చివరగా సంయుక్త ప్రధాన కార్యదర్శి పి.వీరారెడ్డి వందన సమర్పణ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వివిద బ్యాంకులకు చెందిన 300 పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జైన్

నూతన కార్యవర్గం

చైర్మన్: ఎం బి శంకరరావు, అధ్యక్షులు: బి వి వి కొండలరావు, ప్రధాన కార్యదర్శి: ఎ ఎల్లారావు, కోశాధికారి: నరేంద్రదేవ్, సహ కోశాధికారి: ఎన్ కష్ణమోహన్, సంయుక్త ప్రధాన కార్యదర్శి: వి జగన్ మోహనరావు, కార్యనిర్వాహక కార్యదర్శులు: యం వి ఎస్ శర్మ, పి నారాయణ రావు, జి.కృష్ణవేణి తదితర 33 మందితో కార్యవర్గం ఏర్పడింది.

టిడ్కో గృహాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో టీడ్కో గహ సముదాయాల వద్ద జరుగుతున్న మౌలిక వసతుల పనులు త్వరితన పూర్తిచేసి మార్చి నెల మొదటి వారంలో పంపిణీ చేసేలా సిద్ధం చేయాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కాంట్రాక్టర్లకు సూచించారు. పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లో ఉన్న టీడ్కో గృహాల వద్ద జరుగుతున్న మౌలిక వసతుల పనులను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ టీడ్కో గృహాల వద్ద ప్రస్తుతం రోడ్లు, డ్రైన్లు, ఎలక్ట్రికల్ వర్క్స్, పైపులైన్లు, పెయింటింగ్ పనులు, వాటర్ స్టోర్ నిర్మాణం తదితర పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. టీడ్కో గృహాల వద్ద పెద్ద పెద్ద బండ రాళ్లు కూడా తొలగించాలని సూచించారు. అన్ని పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి అనుకున్న సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

28, 29 తేదీల్లో భవన నిర్మాణ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - నందిగామ : ఫిబ్రవరి 28, 29 తేదీల్లో అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భవన నిర్మాణ కార్మికుల దీక్షలు జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు పేర్కొన్నారు. నందిగామ సుందరయ్య భవన్‌లో ఆదివారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో ఉన్న అన్ని రంగాల భవన నిర్మాణ కార్మికులందరూ రెండు రోజులు దీక్షలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మెమో నెం.1214 తెచ్చి అనేక సంవత్సరాలుగా నిర్మాణ కార్మికులకు మలవుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఆపివేసిందన్నారు. ఫిబ్రవరి 28, 29 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చందర్లపాడు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ చందర్లపాడు మండల కార్యదర్శి తోట రామారావు, బిల్డింగ్ యూనియన్ నాయకులు దేవుళ్ళ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల చేస్తున్న కార్మికులు, నాయకులు

మైలవరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా వెంకట్రావు

ప్రజాశక్తి - మైలవరం : ప్రెస్‌క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షునిగా వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రెస్‌క్లబ్ ఆఫ్ మైలవరం జనరల్ బాడీ సమావేశం ఆదివారం రైతు బజారులోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టులకు సంబంధించి, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా పి.మురళిబాబు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.రాజారెడ్డి, ఉపాధ్యక్షునిగా పగడాల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా మట్టా రవి కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మన్నె శ్రీనివాస్, కోశాధికారిగా వైడిపి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ప్రసాద్ రెడ్డి, ఎం.వి.సుబ్బారావు, పసుపులేటి చైతన్య, చండీ నాగప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాచల స్వామి కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని శ్రీ వేంకటాచల స్వామి తిరునాళ్ళ సందర్భంగా ఆలయంలో శనివారం రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రవేత్తంగా నిర్వహించారు. జైబావి సెంటర్లోని కొట్టాయి మండపం వద్ద స్వామివారికి ఎదురుకోలు ఉత్సవాన్ని జరిపిన అర్చకులు మేళతాళాలతో వెంకటాచల స్వామిని ఆలయానికి గరుడ వాహనంపై తీసుకొచ్చారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో సత్యనారాయణ చార్యులు, వేణుగోపాల చార్యులు కల్యాణోత్సవం నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాసు, టిడిపి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. సీఐ అబ్దుల్ నబీ, ఎస్సై సత్య నారాయణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వెంకటాచల స్వామి కళ్యాణం సందర్భంగా తిరునాళ్ల సందడిగా సాగాయి.

మాట్లాడుతున తిరువూరు సిఐ అబ్దుల్ నబీ

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థి దశలో క్రమశిక్షణతో మెలగాలని, చెడు నడతకు అలవాటు పడితే భవిష్యత్తు అంధకారమయం అవుతుందని తిరువూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అబ్దుల్ నబీ అన్నారు. స్థానిక నారాయణ స్కూల్లో పదోతరగతి విద్యార్థులకు ఆదివారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధిస్తేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యపడుతుందని, ఏకాగ్రతతో, పట్టుదలతో చదివి లక్ష్యాన్ని సాధించొచ్చన్నారు. 10 పాసైన తర్వాత సరైన కోర్సును తమ అభిరుచికి అనుగుణంగా ఎంచుకోవాలని, తల్లిదండ్రుల సైతం పిల్లలపై ఒత్తిడి చేయవద్దని సూచించారు. తిరువూరు నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటరత్నం, ఎజిఎం హరీష్, ఆర్ఐ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడ మొగల్రాజపురానికి చెందిన నిమ్మగడ్డ ప్రణీత్ ఆదివారం ఆలయ చైర్మన్ శ్రీనివాసరావుకు రూ.50వేలు విరాళంగా అందజేశారు. అనంతరం దాతలకు అమ్మవారి స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు మర్రి బోయిన గోపి బాబు అధికారులు ఎల్.శ్రీనివాస్ సిసి సాయి గణేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.